నేటి దినపత్రిక
# సూర్య
మంగళవారం
30 జనవరి
2024
పేజీలు 8
పల్నాడు జిల్లా




## సామాజిక న్యాయం చేయడటంలో...
# సీఎం జగన్ ఛాంపియన్

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా / చిలకలూరిపేట**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు అన్న తేడా లేకుండా అన్ని వర్గాలకు సామాజిక న్యాయం చేయడంలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చాంపియన్ అన్నారు. చిలకలూరిపేట పట్టణంలోని కళామందిర్ సెంటర్లో ఏర్పాటు చేసిన సాధికారత సదస్సులో పలువురు నేతలు ప్రసంగించారు . ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని మాట్లాడుతూ సామాజిక సాధికారతకు నిదర్శనం చిలకలూరిపేట అన్నారు. బీసీ అయిన నాకు అన్ని అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు చెప్పారు. చిలకలూరిపేట అభివృద్ధి కోసం నిరంతరం **మిగతా 3వ పేజీలో**

- చిలకలూరిపేట సామాజిక సాధికార సదస్సులో వక్తలు
- అన్ని రంగాల్లో చిలకలూరిపేటను అభివృద్ధిని చేశాను : మంత్రి రజిని
- సామాజిక సాధికారతే వైసిపి లక్ష్యం
- బడుగు వర్గాలకు ప్రాధాన్యత కల్పించిన ముఖ్యమంత్రి
- ముఖ్యమంత్రి జగన్ నాయకత్వంలో రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి










## అభ్యర్థుల ఫిక్సుకు..
# రాపిడ్ సర్వే..!!


**వైసిపి వినూత్న ప్రక్రియ**
- నరసరావుపేటలో ఇద్దరిపై సర్వే
- సత్తెనపల్లి, చిలకలూరిపేటలో సైతం అదే దారి
- నర్సరావుపేట ఎంపి అభ్యర్థిగా అనిల్ కుమార్ యాదవ్
- ఎమ్మెల్యేలలో మళ్ళీ మొదలైన ఆందోళన






నేటి దినపత్రిక సూర్య బ్యూరో,పల్నాడు జిల్లా

గెలుపే లక్ష్యంగా ఎన్నికల బరిలోకి దిగుతోన్న వైసిపి అధినేత అభ్యర్థుల ఎంపిక విషయంలో వినూత్న ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లు సమాచారం అందులోంది.175 కు 175 సీట్లే లక్ష్యంగా ఎన్నికల భేరి మ్రోగించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అభ్యర్థుల విషయంలో కూడా అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వివిధ **మిగతా 3వ పేజీలో**




3 లో

## వాహనదారులపై
# గ్రీన్ ట్యాక్స్ భారం

**కట్టలేక పోతున్నామన్న వాహనదారులు**
**జీవో నెంబర్ 21ని రద్దు చేయాలని డిమాండ్**

వాహన దారులపై మోపే గ్రీన్ ట్యాక్స్ తమిళనాడులో రూ. 200, తెలంగాణలో రూ.500, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం రూ. 6 వేలకు పైగా వసూలు చేస్తున్నారు. దానికి సంబంధించిన జి ఒ నెంబర్ 21 ను రద్దు చేయాలని కోరుతూ ఆల్ ఇండియా రోడ్ ట్రాన్సుపోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ దశల వారి పోరాటం చేస్తుంది.

నరసరావుపేట మేజర్ న్యూస్



# ఉత్సాహంగా ఆసరా సంబరాలు

## నరసరావుపేటలో నాలుగో విడత "వైఎస్ఆర్ ఆసరా" విడుదల



నరసరావుపేట మేజర్ న్యూస్

ఎన్నికల ముందు చెప్పినట్లుగానే 2019 ఏప్రిల్ 11వ తేదీ నాటికి మహిళల పొదుపు సంఘాల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నేరుగా నిధులు జమచేసింది. మహిళల పేరిట బ్యాంకుల్లో అప్పు మొత్తం రూ. 25,570.80 కోట్లను ఆసరా పథకంలో భాగంగా నాలుగు విడతల్లో అందజేశారు. దీంతో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ని ఔదార్యానికి పొదుపు సంఘాల మహిళలు నీరాజనాలు పలుకుతు న్నారు. నరసరావుపేట పట్టణంలోని స్థానిక ప్రకాష్ నగర్ టౌన్ హాల్లో నాలుగో విడత "వైఎస్ఆర్ ఆసరా" పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసరావుపేట శాసనస భ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు కలిసి పాల్గొన్నారు ..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 23 నుంచి నాలుగో విడత 'వైఎస్సార్ ఆసరా' పంపిణీ కార్యక్రమం మొదలైంది. 2019 అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నాటికి ఎస్ఎల్‌బీసీ గణాంకాల ప్రకారం 78,94,169 మంది మహిళల పేరిట రూ. 25,570.80 కోట్లు పొదుపు సంఘాల రుణాలు ఉన్నా యి. దీంతో వైఎస్సార్‌సీపీ ప్రభు త్వం 2020 సెప్టెంబర్ 11న మొదట విడ తగా రూ. 6,318.76 కోట్లు..2021 అక్టో బరు 7న రెండో విడతగా రూ.6,439.52 కోట్లు..2023 మార్చి 25న మూడో విడతగా రూ.6,417.69 కోట్లు చెల్లించింది. 2024 జనవరి 23 నుంచి నాలుగో విడత రూ. 6,394.83 కోట్లు మహిళల ఖాతాలో జమ చేస్తోంది. చంద్రబాబు రుణాలన్నీ మాఫీ చేస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చాక పైసా కూడా మాఫీ చేయకుండా మోసం చేయడం తో మహిళలు డీలా పడిపో యారు. ఈ పరిస్థితుల్లో పాదయాత్ర సమయం లో ఇచ్చిన హామీ మేరకు అమలు చేసి చూపిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి మహిళలు వివిధ రూపాల్లో తమ కృతజ్ఞలు చెబుతు న్నారు. ఆసరా నాలుగో విడత పంపి ణీని పండుగలా రెండు వారాల పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా ఆసరా సంబరాలు నిర్వహిస్తున్నారు. నరసరావుపేట పురపాలక సంఘం పరిధిలో 1205 స్వయం సహాయక సంఘా లు వైయస్సార్ ఆసరా పథకాన్ని పొందుటకు అర్హత కలిగి స్వయం సహాయక సంఘాల లోని 11,185 మంది డ్వాక్రా మహిళలకు రూ.9.04 కోట్ల విలువ చేసే ఆసరా నాలుగో విడత చెక్కు నరసరావుపేట గౌరవ శాసనస భ్యులు పంపిణీ చేశారు ఇప్పటివరకు నాలు గు విడతల్లో మొత్తం స్వయం సహాయక సం ఘాలకు 35.90 కోట్ల స్వయం సహాయక సంఘాలకు జమ చెయ్యటమైనది అనంతరం సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి మహిళలు క్షీరాభిషేకం చేశారు..ఈ కార్యక్రమంలో మండల నాయకులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు, నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్య కర్త లు, వార్డు ఇన్చార్జులు, సచివాలయ గృహ సారథులు, సోషల్ మీడియా కన్వీనర్ లు, జగనన్న అభిమానులు మరియు వివిధ హొదాలలో ఉన్న నాయకులు, ఆర్పీలు, డ్వాక్రా మహిళలు, వివిధ స్వయం సహాయక సంఘాల, మహిళ అభిమానులు పాల్గొన్నారు.



## హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో... "యూత్ ఫర్ పీస్ డే" కార్యక్రమం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తనపల్లి పట్టణంలోని ఎస్ వి ఆర్ డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్ర గుంటూరు వారి సౌజన్యంతో "హెల్ప్" ఫౌండేషన్- సత్తనపల్లి ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులకు నేషనల్ యూత్ వీక్ సెలబ్రేషన్స్ లో భాగంగా "యూత్ ఫర్ పీస్ డే" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ వీరవల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ... విద్యార్థులు ఏకాగ్రతను కలిగి మనసును తన ఆధీనంలో ఉంచుకున్నట్లయితే సాధించలేనిది ఏదీ లేదంటూ.. విజయానికి మూలాధారాలు ప్రేరణ, ఆశయమని విద్యార్థి జీవితాన్ని చాలా జాగ్రత్తగా గడిపితేనే భవిష్యత్తుకు భద్రత ఉంటుందని లేకపోతే ఆ వ్యక్తి జీవితమంతా సంఘర్షణ సంక్షోభం తో నిండి ఉంటుందని అన్నారు. హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లి బాబు మాట్లాడుతూ... క్రమశిక్షణ ఒక పట్టుదల కలిగి ఉన్నత ఆశయం కోసం శ్రమిస్తే భవిష్యత్తు మంచిగా ఉంటుందని స్వామి వివేకానంద చెప్పినట్లు తన గురించి రోజు ఒక ఐదు నిమిషాలు మాట్లాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సురేష్, శ్రీలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ హుస్సేన్‌కు ఘన సన్మానం



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో శుక్రవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ చేతుల మీదుగా ఉత్తమ తహసిల్దార్ పురస్కారం పొందిన మాచర్ల తహసిల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్, దుర్గి డిప్యూటీ తాసిల్దార్ ఫణీంద్ర కుమార్, వీఆర్వో చిరంజీవి లకు మాచర్ల తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది సోమవారం కార్యాలయంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ హుస్సేన్ మాట్లాడుతూ తనకు ఉత్తమ తహసిల్దార్ పురస్కారం రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పురస్కారం తనపై మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ భత్తుల వాణి, ఎలక్షన్ డిటీ భాష, ఆర్ ఐ నిమ్మల శ్రీనివాసరావు, వీఆర్వో ప్రవీణ, ప్రశాంతి, నాగేశ్వరరావు, జలీల్,మస్తాన్వలి పలువురు విఆర్వోలు సర్వేయర్లు ఉన్నారు.

# స్పందనలో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అవినీతిపై ఫిర్యాదు

## టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ అరవిందబాబు




నరసరావుపేట, మేజర్‌న్యూస్

నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేసిన అవినీతి,అక్రమాల పై నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు స్పందనలో కలెక్టర్ ఫిర్యాదు చేశారు. అనంతరం డాక్టర్ చదలవాడ విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అవినీతి,అక్రమ సంపాదనకు అడ్డు అదుపు లేకుండా పోయిందని మీడియా ముఖంగా ప్రతి రోజు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని హెచ్చ రించిన పద్ధతి మార్చుకోవడం లేదని డా॥చదలవాడ అరవిందబాబు మండి పడ్డారు. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వైసీపీ నేత ఖాజావలి ఉప్పలపాడు సాయి బాలాజీ వెంచర్‌లో 46ఎకరాల ప్రభుత్వ భూమిని వెంచర్కు అమ్మేసుకొని సొమ్ము చేసుకున్నారని ప్రభుత్వ భూమి ఆక్ర మణపై కలెక్టర్కు ఫిర్యాదు చేశామ న్నారు. ఉప్పలపాడు ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం పై కోర్టులోను కేసు వేసి ప్రభుత్వ భూమిని కాపాడ్డానికి పోరాడు తున్నామని తెలిపారు. 46 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎకరం 50కోట్ల లెక్క అమ్ముకున్నారని డా॥చదలవాడ అర విందబాబు ఆరోపించారు. లేఅవుట్ లోని ప్రభుత్వ భూమికి సంబంధించిన ఆధారాలు,ప్లాన్లు చూపిస్తూ గోపిరెడ్డి అమ్ముకోకపోతే చర్చకు రావాలని సవాల్ చేశారు. ఆధారాలన్నీ కలెక్టర్కు ఇచ్చామని గోపిరెడ్డి అవినీతిపై పోరా టం చేస్తామన్నారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కనుసన్నల్లో గుట్కా మాఫియా పెరుగుతుందని నకరికల్ అడ్డరోడ్డులో పట్టుబడిన గుట్కానే దీనికి నిదర్శమన్నారు. గుట్కా సరఫరా చేస్తూ పట్టుబడిన వ్యక్తి ఎమ్మెల్యే అనుచరుడైన న్నారు. కావాలంటే పోలీస్ స్టేషన్లోని ఎఫ్ఐఆర్‌ను పరిశీలించాలన్నారు. వినుకొండ రోడ్డులో పట్టుబడిన 20 క్వింటాల అక్రమ రేషన్ బియ్యం తరలింపు దారుడు ఎమ్మెల్యే అనుచరు డైనని నిజమో కాదో విజిలెన్స్ అధికా రులు నమోదు చేసిన కేసును పరిశీలిస్తే అర్థమ వుతుందన్నారు. నరసరావుపేట లో పట్టుబడిన గంజాయి మూలాలు నరసరావుపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని సూచిస్తున్నాయని వాటాలు గోపిరెడ్డి జేబులోకి పోతున్నాయని డా॥చదలవాడ విమర్శించారు. గోపిరెడ్డి అవినీతి,అక్రమాలను భరించలేక, గోపిరెడ్డి ధనదాహానికి వ్యక్తిగత ఆస్తులు అప్పగించలేక వైసీపీ నేతలే గోపిరెడ్డిని చూస్తే భయపడుతు దూరంగా పారి పోతున్నారన్నారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి చుట్టూ ఉన్నది కిరాయి గుండాలు, అక్రమ సంపాదనను అర్జించి పెట్టే మాఫియా కోటరీ మాత్రమే ఉంద న్నారు. ప్రభుత్వ ఆస్తులను దోచు కుంటూ, గుట్కా, మట్కా, గంజాయి మాఫియాతో యువత జీవితాలతో చెలగాటం ఆడుతున్న గోపిరెడ్డి శ్రీని వాసరెడ్డిని ప్రజల సహాయంతో రనౌట్ చేస్తానని 2024 ఎన్నికల్లో ఓడించి గోపిరెడ్డి రాజకీయ జీవితానికి శాశ్వతం గా సమాధి కడతా నన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పులిమి రామిరెడ్డి, కడియం కోటి సుబ్బారావు, కడియాల తాండవ కృష్ణ, కొవ్వూరు బాబు, షేక్ మాబు, చుక్కపల్లి చంద్రమౌళి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుని మృతిలో పోలీసులపై చేసిన ఆరోపణలు అవాస్తవం

## సీఐ సమీముల్లా, శరత్ బాబు




మాచర్ల, మేజర్ న్యూస్

వెల్దుర్తి మండలం బంగారు పెంట తండాకు చెందిన మత్స్యకారుడు దుర్గారావు మృతిపై పోలీసుల వేధింపులే కారణమని చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవమని రూరల్ సీఐ సమీముల్లా అన్నారు. స్థానిక రూరల్ సీఐ కార్యాలయంలో సోమవారం జరిగిన పత్రికా విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ దుర్గారావు మృతిని కొంతమంది రాజకీయ ప్రలోభాలకు వాడుకొని లబ్ధి పొందేందుకు పోలీసులపై అసత్య ఆరోపణలు చేశారని సిఐ అన్నారు. దుర్గారావు ఆదివారం తెల్లవారుజామున చేపల వేటకు బయలుదేరి తన మరపడవను స్టార్ట్ చేయగా తాడు దానికి చుట్టుకుని ప్రమాదవశాత్తు మెడకు చుట్టుకోవడం తో అతను చనిపోయాడని మాకు విశ్వసనీయ సమాచారం ద్వారా తెలిసిందన్నారు. దుర్గారావు తెలంగాణ మద్యం తీసుకువచ్చి ఆ ప్రాంతంలో అమ్ముతుండటంతో అతనిపై కేసులు నమోద య్యాయని ఆ కేసులలో అతను హైకోర్టుకు వెళ్లి బెయిల్ తెచ్చుకున్నాడని తెలిపారు. నిబంధన ప్రకారం స్టేషన్ లో నెలకు మూడుసార్లు సంతకా లు పెట్టాల్సి ఉందని ఆదివారం కూడా అతను వచ్చి సంతకం పెట్టాల్సి ఉందన్నారు. గత రెండు వాయిదాలకు అతను సంతకాలు పెట్టేందుకు రాలేదని మూడోసారి సంతకం పెట్టేందుకు రావాలని విధులలో భాగంగా పోలీసులు అతనికి సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. పోలీసులు ఎప్పుడు ఎవరిని తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీలో చేరాలని గాని ఆ కండువా తీసేసి ఈ కండవా కప్పుకోమని బెదిరించడం కానీ చేయలేదని ఆ పని మాకు అవసరం లేదని కావాలని మాపై ఆరోపణ చేయటం సరైనది కాదన్నారు. ఈ కేసులో పూర్తి విచారణ జరుగుతున్నదని దుర్గారావు మృతదే హానికి పోస్టుమార్టం పూర్తయినదని తెలిపారు దుర్గారావు మృతదేహాన్ని నదిలోంచి బయటకు తీసినప్పుడు వారు మాట్లాడిన మాటలు తర్వాత మృతదేహాన్ని తీసుకువచ్చి వెల్దుర్తి స్టేషన్ ముందు పెట్టి ఆందోళనకు దిగినప్పుడు మాట్లాడిన మాటలు చూస్తే స్థానికంగా ఉన్న కొందరు తెలుగుదేశం నాయకులు తమ స్వలాభం కోసం చేసిన పని అని అర్థమవుతుందన్నారు. నిజా నిజాలు త్వరలోనే అన్ని తేలుస్తామని కేసులు పక్కదారి పట్టించేందుకు ప్రయత్నించిన వారిపై కూడా చర్యలు తీసుకుం టామన్నారు. పట్టణ సీఐ శరత్ బాబు మాట్లాడు తూ ఈ కేసు పట్టణ సిఐగా ఉన్న నాకు అప్పగిం చడం జరిగిందని నిష్పక్షపాతంగా విచారణ జరుపుతామని తెలిపారు. ఆ స్టేషన్ పై ఎక్కువ ఆరోపణలు వస్తున్నాయి ఏమిటి మిగతా స్టేషన్లో కంటే ఆ స్టేషన్ పైనే ఎందుకు ఎక్కువ ఆరోపణలు వస్తున్నాయని సిఐని విలేకరుల ప్రశ్నించగా వెల్దుర్తి మండలం ఎమ్మెల్యే గారి సొంత మండలం అలాగే తెలుగుదేశం నాయకుడిది కూడా ఆ మండలం రాజకీయంగా ఉన్న విభేదాలు కారణంగా అక్కడ ఆరోపణలు ఎక్కువగా వస్తున్నాయన్నారు.

## అభ్యర్థుల ఫిక్సుకు రాపిడ్ సర్వే..!!

(మొదటి పేజీ తరువాయి)

సర్వేలే కాకుండా తాను స్వంతంగా చేయించిన సర్వేలలో సేతం మార్కులు రాని వారిని నిర్మోహమాటంగా తొలగిస్తున్నఆరు. అదే విధంగా మరో నియోజకవర్గంకు మార్చిన నేపధ్యంలో అక్కడ కూడా ఎంపిక చేసిన వారిపై కూడా సర్వేలు నిర్విహిస్తున్నట్లు తెలుస్తోంది.ఇటీవల జిల్లాలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేఫధ్యంలో అనేక మార్పులు అనివార్య మయ్యాయి.నర్సరావుపేట ఎంపిగా బీసీలకు కేటాయించాలని వైసిపి అధిష్టానం భావించిన నేపధ్యంలో సిటింగ్ ఎంపి కృష్ణదేవరాయలు పార్టీ రాజీనామా చేశారు. పార్ల మెంట్ పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాలకు ఓసి అభ్యర్థులు ఉండటంతో ఎంపిగా బీసీనీ రంగంలోకి దించారు. ఒక వేళ ప్రత్యర్థి పార్టీ లావు కృష్ణదేవరాయలును రంగంలోకి దించితే ఆయనకు ధీటైన వాగ్ధాటి ఉన్న అభ్యర్థిని రంగంలోకి దించాలని భావించిన వైసిపి అధిష్టానం మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌ను రంగంలోకి దించారు. యాదవ సామాజిక వర్గం ఓటర్లు అధికంగా ఉండటమేకాకుండా, వైసిపి నర్సరావుపేట నియోజకవర్గంలో బలంగా ఉంది.దీంతో గెలుపు తథ్యంగా వైసిపి శ్రేణులు అభిప్రాయపడుతున్నారు.ఇదిలావుండగా, ఇప్పటి వరకు సుమారు 60 మంది అభ్యర్థులను మార్చిన వైసిపి అధిష్టానం మార్చిన వాటిలో కూడా మళ్ళీ రాపిడ్ సర్వేకు శ్రీకారం చుట్టింది.రోజురోజుకు మారుతోన్న రాజకీయ పరిణామాల నేపధ్యంలో మళ్ళీ సర్వే చేస్తే అసలు విషయంబోధ పడుతుందని అధిష్టానం భావించినట్లు సమాచారం అందులోంది. అయితే నియోజకంటవర్గంలో రెండు పేర్లను పరిగణలోకి తీసుకుని రాపిడ్ సర్వే చేయాలని నిర్నయించుకున్నట్లు తెలుస్తోంది. నర్సరావుపేట, చిలకలూరిపేట,సత్తెనపల్లి నియోజకవర్గాలు ఉన్నట్లు తెలుస్తోంది. వాటికి సంబంధించిన సర్వే రిపోర్టులను ఈ నెల 31వ తేదీలోగా పార్టీ అధిష్టానంకు అందజేసే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.ఇదిలావుండగా, పల్నాడు జిల్లాకు సంబంధించిన అన్నీ సీట్లకు ఫిబ్రవరి మొదటి వారంలో వెల్లడించే అవకాశం ఉంది. ఒక వేళ రాజీకీయ పరిణామాలుమారితే మాత్రం ఫిబ్రవరి రెండవ వారం వెల్లడయ్యే అవకాశాలు ఉన్నఆయి. అయితే ప్రత్యర్థుల పోకడను అనుసరించి వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

## విజేతలకు బహుమతులు అందజేత



**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకే ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు వైసీపీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జి గంజి చిరంజీవి,ఎంటిఎంసి అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి అన్నారు. సోమవారం మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని పెనుమాకలో ఆడుదాం ఆంధ్ర పోటీలలో గెలుపొందిన వారికి చిరంజీవి, వేమారెడ్డి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారుల నైపుణ్యాన్ని గుర్తించి, ప్రోత్సహించాలన్న సదుద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం వినూత్నంగా క్రీడాపోటీలు నిర్వహిస్తుందన్నారు. క్రీడలు మానసిక దృఢత్వానికి, ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. క్రీడాకారులు గెలుపు,ఓటములను స్ఫూర్తిగా తీసుకొని స్నేహభావంతో మెలగాలన్నారు.ఈ కార్యక్రమంలో దుగ్గిరాల ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, జడ్పిటిసి సభ్యులు అరుణ,పెనమాక వైసీపీ నాయకులు శివారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టు మిషన్లు అందజేత

**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి క్రిస్టియన్ పేట లోని వైసిపి పట్టణ కార్యాలయంలో వైసీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్ర ముక్కు వేణుగోపాలస్వామి రెడ్డి సొంత నిధులతో మూడు నెలల పాటు శిక్షణ పొందిన 40 మంది మహిళలకు కుట్టు మిషన్లు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, పట్టణ జె.సి.ఎస్. కన్వీనర్ ఈదులముడి డేవిడ్ రాజ్, మాట్లాడుతూ మహిళలు తమ కాళ్ల మీద తాము నిలబడే విధంగా కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను బుర్ర ముక్కు వేణుగోపాలస్వామి రెడ్డి తాడేపల్లి, మహానాడు, నులపేటలో శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి శిక్షణ శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికి ఉచితంగా కుట్టు మిషన్లను సర్టిఫికెట్లు అందిస్తున్నామని తెలిపారు.ఈ శిక్షణా కేంద్రాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. కుట్టుమిషన్లు నేర్చుకోవాలని ఆసక్తి కలిగిన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైసీపి నాయకులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, మున్నంగి వివేకానంద రెడ్డి,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మేకా వెంకట రామి రెడ్డి, రెడ్డి బత్తుల శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి), కుట్టు మిషన్ శిక్షణ టీచర్ దార్ల

# వాహనదారులపై 'గ్రీన్ ట్యాక్స్' భారం

**నరసరావుపేట మేజర్ న్యూస్**

వాహనదారులకి ఒక పక్క డీజిల్, పెట్రోల్ రేట్లు విపరీతంగా పెరిగి ఇప్పటికే మనుగడ కష్టంగా మారింది. మూలిగే నక్క మీద తాటికాయ పడ్డ చందంగా ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జీవో నెంబర్ 21 ప్రకారం అధిక పన్నులు వసూళ్లు వల్ల వారి మనుగడ మరింత కష్టం గా మారింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం వైయస్సార్ వాహన మిత్ర పథకం ద్వారా రాష్ట్రంలో 2,75,931 మందికి గాను 275.93 కోట్లు మంజూరు చేసింది , పల్నాడు జిల్లాలో 8,462 మందికి గాను 8.462 కోట్లు మంజూరు చేసింది. అధికారిక లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ ఆదాయం 2022-23 ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో 39.15 శాతం పెరిగింది. ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో రూ. 2,130 కోట్లు వసూలైంది. అంతకుముందు సంవత్సరం అదే కాలానికి వసూలైన పన్నుల మొత్తం కేవలం రూ.1,531.29 కోట్లు మాత్రమే. వాహనాల మీద ఏ మోతాదులో పన్నుల భారం పెరిగిందో ఈ తేడాను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఆ పన్నుల్లో కేవలం లైఫ్ టైమ్ ట్యాక్స్ ద్వారానే 38.88 శాతం మేర ఆదాయం పెరిగింది. అది 2022-23 ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో రూ.1, 215.51 కోట్లకు చేరింది. అదే కాలంలో అంతకుముందు ఏడాది కేవలం రూ.875.20 కోట్లు మాత్రమే వసూలైంది. 2006 నాటి పన్నులను సవరించి కొత్త చట్టం అమలులోకి రావడంతో వాహనాలపై దాదాపుగా అన్ని పన్నులు పెరిగాయి. దానికి తగ్గట్టుగానే రవాణా శాఖ ద్వారా ప్రభుత్వానికి ఆదాయం పెరిగింది. అదే సమయంలో వాహనదారులకు ఇది భారంగా మారింది.

**కొత్త చట్టం ప్రకారం**

ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ రూపొందించిన ఏపీ మోటార్ వెహికల్ టాక్సేషన్ సవరణ బిల్లు-2021కు ఆ ఏడాది నవంబర్ 24న అసెంబ్లీలో ఆమోదం దక్కింది. ఆ తర్వాత వాహనాల మీద పన్నులు సవరించారు. కేంద్ర ప్రభుత్వ నివేదిక ప్రకారం, దేశంలోని 5-6 శాతం వాహనాల నుంచే 65 శాతం వరకు కాలుష్య కారకాలు వెలువడుతుండటంతో, వాటిని నియంత్రించడానికి పాత వాహనాలను అదుపు చేసే చర్యల్లో భాగంగా గ్రీన్ ట్యాక్స్ పెంపుదల చేస్తున్నట్టు ఆ బిల్లులో పేర్కొన్నారు. దాన్ని అనుసరించి వివిధ పన్నులు పెంచారు. అందులో లైఫ్ టైమ్ ట్యాక్స్, షార్ట్ టైమ్ ట్యాక్స్, క్వార్టర్లీ ట్యాక్స్, గ్రీన్ ట్యాక్స్, బోర్డర్ ట్యాక్స్, కాంపోజిట్ ట్యాక్స్ వంటివి ఉన్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరం నుంచి ఈ పన్నులు పెంచడంతో ప్రభుత్వానికి ఆదాయం భారీగా పెరిగింది.సవరించిన పన్నుల ప్రకారం రిజిస్ట్రేషన్ సమయం నుంచి ఏడేళ్లు నిండిన వాహనాలకు గ్రీన్ ట్యాక్స్ పెరిగింది. 7-10 ఏళ్ల వయసులో ఉన్న వాహనాలకు క్వార్టర్లీ ట్యాక్స్‌పై 50 శాతం మేర గ్రీన్ ట్యాక్స్ వసూలు చేయాలని నిర్ణయించారు. 10-12 ఏళ్ల వయసు వాహనాలకు క్వార్టర్లీ ట్యాక్స్‌తో సమానంగా, 12 ఏళ్లు పైబడిన వాహనాలకు క్వార్టర్లీ ట్యాక్స్‌కు రెట్టింపు మొత్తంలో గ్రీన్ టాక్స్ ఉండాలని నిర్ణయించారు. ప్రస్తుతం 16 టైర్లున్న పెద్ద లారీకి క్వార్టర్లీ ట్యాక్స్ రూ.15,400గా ఉంది. అదే ఆరు టైర్ల లారీకి రూ. 4,790 వరకూ ఉంది.దాంతో గ్రీన్ ట్యాక్స్ సగటున ఏడాదికి రూ.2,395 నుంచి రూ. 30,820 వరకూ చెల్లించాల్సి వస్తోంది.పాత వాహనాలకు గ్రీన్ ట్యాక్స్‌తో పాటు కొత్త వాహనాలకు వాటి ఖరీదు రూ. 5 లక్షల లోపు ఉంటే ఒక శాతం, రూ.10 నుంచి 20 లక్షల మధ్య ఉండే వాహనాలపై 3 శాతం, రూ. 20 లక్షల కంటే ఎక్కువ ధర ఉండే లగ్జరీ వాహనాలపై మూడు శాతం చొప్పున పన్ను పెంపుదల జరిగింది. లగ్జరీ వాహనాలపై మొత్తం పన్నులు 18 శాతం వరకూ ఉంటాయి.

**లారీ యజమానుల కష్టాలు**

ఏపీలో ఆటోలు, ఇతర సరుకు రవాణా వాహనాలతో కలిపి ఏడేళ్లు పైబడిన రవాణా వాహనాలు మొత్తం 4.17 లక్షలున్నాయి. మరో 20.31 లక్షల వాహనాలు 15 ఏళ్ల కాలం నిండినవి ఉన్నాయి. వాటి నుంచి 2019-20లో వసూలైన మొత్తం గ్రీన్ ట్యాక్స్ కేవలం రూ. 4.85 కోట్లు మాత్రమే. కొత్త చట్టం అమలులోకి రావడంతో 2022 తర్వాత గ్రీన్ ట్యాక్స్ రూపంలో సుమారుగా రూ.50 కోట్ల పైబడి వసూలవుతోందని రవాణా శాఖ చెబుతోంది. సుమారు 15 ఏళ్ల తర్వాత ఒక్కసారిగా పెరిగిన ఈ పన్నుల భారం మోయలేనంతగా ఉందని లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు అంటున్నారు. ఒక 12 టైర్ల లారీ కి పెంచిన పన్నుల వల్ల మూడు నెలలకు ఓసారి రోడ్ ట్యాక్స్ కింద రూ. 43 వేలు. దీనికి అదనంగా పెరిగిన గ్రీన్ ట్యాక్స్ ప్రకారం ఏడాదికి రూ. 22 వేలు కట్టాలి. నేషనల్ పర్మిట్‌కు మరో రూ. 17 వేలు కట్టాలి. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ కోసం రూ. 50 వేలు అవుతుంది. అన్నీ కలిపితే పన్నులకే ఏడాదికి రూ. 3 లక్షలు ఖర్చు అవుతుందని లారీ యజమానులు వాపోతున్నారు.

# సామాజిక న్యాయం చేయడంలో సీఎం జగన్ ఛాంపియన్

(మొదటి పేజీ తరువాయి)

శ్రమించాను అన్నారు. అన్ని రంగాల్లో చిలకలూరిపేట అభివృద్ధి చేశానన్నారు. నేను ఎక్కడ ఉన్నా... నా అండ చిలకలూరిపేటకు ఉంటుందని మంత్రి సందర్భంగా హామీ ఇచ్చారు. రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ అన్న తేడా లేకుండా అందరికి సామాజిక, ఆర్థిక న్యాయం చేస్తున్నారన్నారు. జగనన్న పాలనలో లంచాలు లేకుండా దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో సంక్షేమ సాయం అందించామన్నారు.. జగనన్న పాలనలో అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరిగింది. దాన్ని ప్రజలకు వివరించేందుకే ఈ సామాజిక సాధికార యాత్ర నిర్వహిస్తున్నాం. గతంలో చిలకలూరిపేట జగనన్న పాలనలో ఒక్కొక్క సచివాలయం కింద రూ. 40 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలకు కోట్లాది రూపాయల మేర నిధులు తెచ్చామన్నారు, రూ.1100 కోట్లతో సంక్షేమ సాయం అందించామన్నారు. ఇదే విషయాన్ని చెప్పడమే కాకుండా చూపించేందుకు కూడా తాము సిద్ధమని ప్రకటించారు. గతంలో ఎంతోమంది ముఖ్యమంత్రులు ఎన్నికలప్పుడు మాటలు చెప్పడమే కానీ.. ప్రజలను పట్టించుకోలేదన్నారు. కానీ జగనన్న ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశారన్నారు. సామాజిక న్యాయం విషయంలో జగనన్నను మించిన వారు లేరన్నారు. రాష్ట్రంలో 25 మంది మంత్రులుంటే అందులో 17 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలేనన్నారు. రాజ్యసభలో కూడా 8 మంది ఎంపీలుంటే అందులో నలుగురు బీసీలేనన్నారు. రాష్ట్రంలో 32 మంది ఎమ్మెల్సీలుంటే అందులో 17 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలేనన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో కూడా 11 నామినేషన్ పోస్టులుంటే.. అందులో ఆరుగురు ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనారిటీలున్నారన్నారు. గతంలో మంత్రిగా చేసిన వాళ్లు, పదేళ్లు ఎమ్మెల్యేగా చేసిన వారు చిలకలూరిపేటకు చేసిందేమీ లేదన్నారు. కానీ జగనన్న ఆలోచనతో తాను అభివృద్ధి చేస్తున్నాం అభివృద్ధి చేస్తున్నామన్నారు. వీటితో పాటు పాఠశాలలు, రోడ్లు గ్రామ సచివాలయలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ విలేజ్ క్లినిక్ లు నిర్మించి పరిపాలన గడప వద్దకే తెచ్చామన్నారు. సామాజికంగా, ఆర్థికంగా రాష్ట్ర ప్రజలకు మేలు చేస్తున్న జగనన్నకు, తనకు అండగా నిలవాలని కోరారు. సీఎం వైఎస్ జగన్ పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతందని, గత పాలకులు ఇచ్చిన వాగ్దానాల్లో పది శాతం కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. 2014 - 19 మధ్యలో చంద్రబాబు రుణమాఫీ, మహిళలకు డ్వాక్రా రుణాల మాఫీ హామీలు ఇచ్చి మర్చిపోయారన్నారు. ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని.. కానీ జగనన్న ఇచ్చిన హామీలతో పాటు.. ఇవ్వని హామీలు కూడా అమలు చేశారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ.. 2.40 లక్షల కోట్లు సంక్షేమ సాయం అందించారన్నారు. అన్ని వర్గాలకు రాజకీయంగా న్యాయం చేసి.. ఎంతోమంది బడుగు, బలహీన వర్గాలను చట్టసభల్లోకి తీసుకొచ్చారన్నారు. అందుకే జగనన్న లాంటి నాయకుల అవసరం రాష్ట్రానికి ఎంతో ఉందన్నారు. అందుకే 2024లో కూడా జగనన్నకు ప్రజల మద్దతు ఉంటుందని స్పష్టంగా అర్థమవుతోం దన్నారు. చిలకలూరిపేట నియోజకరవర్గంలో మంత్రి విడుదల రజిని కృషితో.. జగన్న ఆశీర్వాదంతో గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో మల్లెల రాజేష్ నాయుడు వచ్చాడని ఆయనకు మీ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు.

**జగనన్న పాలన మళ్లీ వస్తేనే రాష్ట్రం బాగుపడుతుంది: ఎంపీ విజయ సాయి రెడ్డి**

అన్ని వర్గాలకు సామాజిక, ఆర్థిక న్యాయం చేస్తున్న జగనన్న మరోసారి ముఖ్యమంత్రి కావడం చారిత్రక అవసరమని ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. చంద్రబాబు లాంటి వారు ప్రజలను మోసం చేసి.. ఎన్నో స్కాములు చేసి జైలుకు వెళ్లారన్నారు. ప్రజలకు మేలు చేస్తూ వారి గుండెల్లో జగన్ దేవుడిగా నిలిచిపోయారన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ సాయం అందిస్తూ.. అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. ప్రజలకు తమ ప్రభుత్వం చేసిన మంచిని వివరించేందుకే సామాజిక సాధికార యాత్ర చేపట్టామన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గాన్ని మంత్రి రజిని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని పలువురు వాక్తలు అన్నారు. జగనన్న ఆలోచనను ఆచరణలో పెడుతూ అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తున్నారన్నారు.. ఇదే స్ఫూర్తిని కొనసాగించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రంలో సీఎం జగన్ వల్ల సామాజిక న్యాయానికి అసలైన నిర్వచనం దొరికిందన్నారు . ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు జగనన్ పాలనలో రాజకీయ, ఆర్థిక న్యాయం జరిగిందన్నారు. ఎంతోమందికి నామినేటెడ్ పదవులు కల్పించి వారికి రాజ్యాధికారం తెచ్చారన్నారు. ముఖ్యమంత్రి ఆశీస్సులతో మంత్రి విడుదల రజిని అభివృద్ధి చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం గా జగన్ మరోసారి ఎన్నిక కావడం, చిలకలూరిపేటలో మల్లెల రాజేష్ నాయుడు గెలవడం ఖాయమని చెప్పారు.

## ప్రచార కార్యక్రమంలో భౌతికదాడులకు దిగి అడ్డుకోవడం సిగ్గుమాలిన చర్య

– విపక్షాల ఆరోపణ




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు తమ విధివిధానాలను స్వేచ్ఛగా ప్రచారం చేసుకునే హక్కు భారత రాజ్యాంగం కల్పించిందని, అటువంటి ప్రచార కార్యక్రమంలో భౌతికదాడులకు దిగి అడ్డుకోవడం సిగ్గుమాలిన చర్యని సత్తెనపల్లి నియోజకవర్గంలోని సిపిఐ, టిడిపి, జనసేన, జై భీమ్ రావ్ పార్టీలకు చెందిన నాయకులు అన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుందని, నిన్న ఉత్తరాంధ్రలో సిద్ధం అంటూ సాక్షాత్తు సీఎం గారే నిర్వహించిన సభలో ప్రతిపక్ష నేతల వ్యంగ్య చిత్రాలను ఏర్పాటుచేసి తమ కార్యకర్తల చేత పిడిగుద్దులు గుద్దించడం వారి ఉన్మాద వైఖరికి నిదర్శనమని అన్నారు. ముప్పాళ్ళ మండలం తొండపిలో వైసీపీ శ్రేణులు చేసిన దుర్మార్గపు దాడిని ఖండిస్తున్నామని తెలిపారు. సిపిఐ నాయకులు నరిశేటి వేణుగోపాల్, టిడిపి నాయకులు చౌటా శ్రీనివాసరావు, పూజల కోటయ్య, దివ్వెల శ్రీనివాసరావు, అనుముల జయరాం, కొల్లా వెంకటేశ్వర, బొక్కా సంగీతరావు, రాంబో బుడే, కటకం రామకృష్ణ, కంబాల వెంకటేశ్వరరావు, బత్తుల ఆదినారాయణ, బండారు నాగరాజు, మారేళ్ళ స్వామి, నంద, కబ్బయ్య, జింక లోకేశ్వరరావు, జై భీమ్ రావు అధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్ కుమార్, జనసేన నాయకులు సిరిగిరి శ్రీనివాసరావు, తవిటి భావనారాయణ, తిరుమలశెట్టి మల్లీశ్వరి, పసుపులేటి వెంకటస్వామి, అంచులు అనేష్ కుమార్, బత్తిన శ్రీనివాసరావు, సిరిగిరి మణికంఠ, పాల్గొన్నారు.




# కలెక్టర్ స్పందన కార్యక్రమానికి 206 ఫిర్యాదులు

నరసరావుపేట, మేజర్‌న్యూస్

నరసరావుపేటలో సోమవారం జరిగిన పలనాడు జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమంలో 2006 ఫిర్యాదులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ శివశంకర్ తెలిపారు. స్పందన కార్యక్రమానికి జిల్లా అధికారులంతా హాజరయ్యారు, జిల్లా నలుమూలల నుంచి పలువురు అర్జీదారులు తమ విన్నపాన్ని వినతుల రూపంలో సమర్పించారు. సదరు అర్జీలను ఆయా శాఖలకు అందిస్తూ త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని సూచించారు. జిల్లా నలుమూలల నుంచి తరలి వచ్చిన అర్జీదారుల్లో 206 ఫిర్యాదులు అందినట్లు జిల్లా కలెక్టరేట్ సిబ్బంది తెలిపారు .అర్జీదారులు సుదూర ప్రాంతాల నుంచి రావడంతో, వారికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా వారి సహకారంతో ఉచిత అన్నదానాన్ని కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ సిబ్బంది, జిల్లాలోని అన్ని శాఖల అధికారులు



"జగనన్నకు చెబుదాం" కు హాజరయ్యారు. నరసరావుపేట నివాసి బి.వి.నాగేశ్వర రావు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కి 11 వేల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ కు అందచేసారు. కార్యక్రమ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు క్యాస్ట్ సర్వే పై దృష్టి సారించి త్వరితగతిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. అంతే కాకుండా నవరత్నాలు లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలందరికీ ఇళ్ళ పట్టాలు రిజిస్ట్రేషన్ ప్రక్రియను మండల పత్యేక అధికారులు దృష్టి పెట్టి రానున్న అయిదు రోజులలో పూర్తి అయ్యేలా చూడాలని, పల్నాడు జిల్లాను రాష్ట్రంలో ముందు వరుసలో ఉంచాలన్నారు.

# రిజర్వేషన్లపై యుజిసి ప్రతిపాదనను వెనక్కు తీసుకోవాలి

## అనుముల వంశీకృష్ణ డిమాండ్

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

రిజర్వేషన్లపై యుజిసి ప్రతిపాదనను వెనక్కు తీసుకోవాలని ఆదివాసీ మేధావుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు అనుముల వంశీకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...రిజర్వుడ్ పోస్టులకు తగిన అభ్యర్థులు అందుబాటులో లేకపోతే ఎస్సి, ఎస్టీ,ఒబిసి అభ్యర్థులకోసం రిజర్వ్ చేసిన పోస్టులను డి రిజర్వ్ చేయాలని, రిజర్వ్ చేసిన పోస్టులను వేరేవారితో భర్తీ చేయాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యజీసీ) చూసించడం అవగాహనారా హిత్యమన్నారు. రిజర్వేషన్లు ప్రవేశపెట్టిన 1952 నుండి మెజార్టీ ప్రజలైన ఎస్టీ,యస్సి,ఒబిసి ప్రజలకు, 50 శాతం రిజర్వేషన్ దాటకుడదనే నియమం వలన వారి జనాభా నిష్పత్తి కి తగిన విదంగా రిజర్వేషన్ పొందలేకపోతున్నారు. జనాభా తక్కువ ఉన్నప్పటికి ఓపెన్ కేటగిరీ పేరుతో 50 శాతం రిజర్వేషన్ ను కేవలం కొన్ని కులాలవారే అనుభవిస్తున్నారు. ఓపెన్ కేటగిరీలో ఎంపికైన ఎస్టీ,యస్సి, ఒబిసి అభ్యర్థులను రిజర్వ్ కేటగిరిగా చూపిస్తూ, ఓపెన్



కేటగిరీలోని 50 శాతం పోస్టులను తక్కువ జనాభా ఉన్నప్పటికీ, 50 శాతం పోస్టులను 72 ఏళ్లుగా కొన్ని వర్గాలే పొందుతూ అనుభవిస్తున్నారు. ఎస్టీ,యస్సి, ఒబిసి లోని కొన్ని వర్గాలు 77 ఏళ్ల స్వాతంత్ర్యం తరువాత కూడా నేటికీ నిరక్షరాసులుగానే ఉన్నందున ఉద్యోగాలు పొందలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితిలో వారిలో అక్షరాస్యత పెంచి ఉపాధి కల్పించి, ఉద్యోగాలు ఇచ్చి అభివృద్ధిచేసిచూపి సామాజిక న్యాయానికి ప్రతీకంగా నిలవాల్సిన ప్రభుత్వాలు, లోపం పాలించే పాలకుల వద్ద పెట్టుకొని రిజర్వేషన్ ఎత్తేసే కుట్రకు పూనుకోవడం తీవ్ర అభ్యం తకరం,ఆక్షేపనియమన్నారు. రిజర్వేషన్ కొందరికే కాకుండా ఎస్టీ,యస్సి, ఒబిసి,ఓసి జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని రంగాలలో ఆయా జనాభాను బట్టి రిజర్వేషన్ ఏర్పాటుచేస్తే అందరికీ రిజర్వేషన్ అందరికీ సామాజిక న్యాయం జరుగుతుంది. అలా కాకుండా ఎన్నికలవేళ ఎస్టీ,యస్సి, ఓబీసీలకు వ్యతిరేకమైన యూజీసీ తీసుకునే ఇలాంటి నిర్ణయం వలన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తీవ్ర నష్టం జరిగే ప్రమాదం పొంచివుంది. కావున కేంద్రప్రభుత్వం యూజీసీ తీసుకున్న నిర్ణయం పై సమీక్షించి యూజీసీ చైర్మన్ యం. జగదీష్ కుమార్ పై చర్యలు తీసుకొని ఎస్టీ,యస్సి, ఓబీసీలకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని వంశీకృష్ణ అన్నారు.

# వైభవం.. ఉరుసు ఉత్సవం



రెంటచింతల, మేజర్‌న్యూస్

మండలంలోని తుమ్మకోటలో సైసావలి దర్గా ఉరుసు ఉత్సవం సోమవారం భక్తిశ్రద్ధలతో వైభవం గా నిర్వహించారు. దర్గా పెద్ద ఆధ్వర్యంలో గురు వుల మజార్ పై చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థన లు చేశారు.సమాధిపై పవిత్ర గంధం చల్లి పూలతో చాదర్ ఏర్పాటు చేశారు.చందనం బాబా సమాధికి పూసి చాదర్ నుకప్పి దువా చేశారు.ఖురాన్ పఠనం చేశారు.ఫకీర్లు భక్తి గీతాలాపనలు చేశారు. ఫకీర్ల విన్యాసాలు,మేళ తాళాల మధ్య దర్గా మత గురువు గంధం కలశంతో ఊరేగింపుగా వచ్చి గురువు మజార్ వద్ద సమర్పించారు. ప్రత్యేక ప్రార్థనలు, ఫాతెహా నిర్వహించారు.భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చి దర్గాను దర్శించుకుని ప్రత్యేక నమాజులు నిర్వహించారు. మతసామరస్యానికి ప్రత్యేకంగా నిలిచే ఈ ఉరుసు ఉత్సవానికి కులమ తాలకతీతంగా భక్తజనం పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యే పిన్నెల్లి ఉరుసు ఉత్సవంలో పాల్గొన్నారు. ముస్లిం సంప్రదాయ ధారణలో చాందర్, గంధం తలపై ఉంచుకొని దర్గాకు చేరుకుని మొక్కులు చెల్లించి, ముస్లింలతో కలిసి ఎమ్మెల్యే ప్రార్థనలు చేశారు. సైసా వలి ఉరుసు ఉత్సవంలో పాల్గొనడం సంతోష కరంగా ఉందని, బాబా వారి ఆశీస్సులతో ప్రజానీకం సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, గ్రామ వైకాపా నాయకులు ముత్త య్య, పలువురు ముస్లిం పెద్దలు ఉన్నారు.

## నాటు సారా పట్టివేత




మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్

మాచర్ల పట్టణం సాగర్ రోడ్ బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ దగ్గర నాటుసారా విక్రయిస్తున్న దేవల్ల భూలక్ష్మి ని పట్టుకున్నట్లు, ఆమె వద్ద నుండి 10 లీటర్ల నాటు సారా క్యానును స్వాధీన పరుచుకుని, కోర్టుకు హాజరు పరచి రిమాండ్ విధించినట్లు సీఐ కిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ కిషోర్ మాట్లాడుతూ ఎవరైనా నాటు సారా తయారీ విక్రయించడం, గంజాయి గుట్కా విక్రయించడం అక్రమ మద్యం రవాణా ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## టీడీపీని వీడీ వైసీపీలో చేరిక

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్

మాచర్ల మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన బొక్కల భూమయ్య టీడీపీ పార్టీని వీడి సోమవారం వైసీపీలోకి చేరారు. ప్రభుత్వ విప్ మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బూడిద శ్రీనివాసరావు, మద్దిగపు పాపిరెడ్డి తదితరులు ఉన్నారు.



## తెలుగుదేశం పార్టీ నాయకుడు ఆదాం మృతి



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

తెలుగుదేశం పార్టీ వీర సైనికుడు,సత్తెనపల్లి రూరల్ మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు పురం ఆదాం(51) సోమవారం గుండెపోటుతో మర ణించారు. ఆయన హఠాత్ మరణం పార్టీకి తీరని లోటని మండల పార్టీ నాయకులు పేర్కొన్నారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని, మంగళవారం గర్నె పూడి గ్రామములో పురం ఆదాం అంత్యక్రియలో సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొంటారని వారు తెలిపారు. కావున సత్తెనపల్లి నియోజకవర్గం ఐదు మండలాల ఎస్సీ సెల్ అధ్యక్షులు, ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఆదాంకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

# గ్రామాల్లో గ్రామ పరిపాలన వ్యవస్థను తీసుకువచ్చింది వైసిపి: బొల్లా





ఈపూరు మేజర్‌న్యూస్

గ్రామ ప్రజల సౌకర్యార్థం సమస్యలు తక్షణం పరిష్కారం కొరకు గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ముందు చూపుతోనే ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని అగ్నిగుండాల గ్రామం నందు నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనము, వైయస్సార్ రైతు భరోసా కేంద్రం నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన భవనాలను ప్రారంభించి గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్, గోదామును ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ



సభలో బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన విధానం తీసుకొచ్చి లక్ష ముప్పై వేల మందికి పైగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రతి సంక్షేమమును గడప ముందుకు తీసుకువచ్చి ఎలాంటి సమస్యలైనా మీ గ్రామంలోనే పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకున్నందుకు జగన్మోహన్ రెడ్డి గ్రామ పరిపాలన విధానం తీసుకొచ్చారని గ్రామస్తులకు తెలియజేశారు. గత ప్రభుత్వంలో సమస్యలు ఎదురైనప్పుడు మండలంలో ఉన్న మండల కార్యాలచుట్టూ రోజులు తరబడి తిరగాల్సిన అవసరం ఉందని,నేడు అలాంటి పరిస్థితులు లేకుండానే వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రతి ఒక్కరికి నవరత్న పథకాలు నేరుగా వారి ఖాతాలోనే జమ చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ప్రతి ఒక్కరూ ధన్యవాదాలు తెలపాలన్నారు. పెన్షన్ కూడా గతంలో లాగా కాకుండా ఒకటో తారీఖునే గత ప్రభుత్వం కంటే అధికంగా ఇస్తున్నామని గుర్తు చేశారు. గ్రామంలో నిర్మిస్తున్న భవనాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బొల్లా రమేష్ కోపేల దేవరాజు, వెంకిరెడ్డి పాల్గొన్నారు.

## కమిషనర్ రమణబాబుకు సత్కారం



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్

ఉత్తమ సేవా అవార్డును అందుకున్న మాచర్ల మున్సిపల్ కమిషనర్ రమణబాబును కృష్ణవేణి టాలెంట్‌స్కూల్ యాజమాన్యం సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం & ప్రిన్సిపాల్ హనుమంతరావు మాట్లాడుతూ విధి నిర్వహణలో, అంకితభావంతో పనిచేస్తూ, అనునిత్యం పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంటూ, వివిధ రకాల సేవలను పట్టణ ప్రజలకు కమిషనర్ రమణబాబు అందించారని, అదేవిధంగా జాతీయస్థాయిలో స్కాచ్‌అవార్డు సైతం మాచర్ల మున్సిపాలిటీకి అందించిన ఘణత కమిషనర్ రమణబాబుకు దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్‌హనుమంతరావు, యాజమాన్యం శ్రీధర్‌గుప్తా, హరీష్ చంద్ర, డాక్టర్ సదాశివరాజు, గౌరీ తదితర పాఠశాలసిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



మాచర్ల, మేజర్‌న్యూస్:

మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యరబోతుల శ్రీనివాసరావు తన తండ్రి బాల వెంకయ్య 11వ వర్ధంతి సందర్భంగా మదర్ తెరిసా సేవా సమితి వారి ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ ఎంపీపీఎస్ పాఠశాల నందు విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు మరియు అల్పాహారంను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి అల్లి సురేష్, ఎర్రబోతుల శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మదర్ తెరిసా సేవా సమితి అధ్యక్షులు గాదె కిరీటిరెడ్డి లు మాట్లాడుతూ మదర్ తెరిసా జీవిత చరిత్ర ప్రపంచ మానవాళికి గొప్ప ఆదర్శమని అందుకే ఆమెకు విశ్వమాత అని బిరుదునిచ్చి గౌరవించారని తెలియజేశారు. ఉత్తమ మండల విద్యాశాఖ అధికారిగా కలెక్టర్ ద్వారా అవార్డు అందుకున్న అల్లి సురేష్ ను సేవా సమితి సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు జక్కిరెడ్డి మరిరెడ్డి, కసిరెడ్డి శాంతిరెడ్డి, ఒకటో వార్డు మూడో వార్డు కౌన్సిలర్లు రామిశెట్టి వెంకటేశ్వర్లు, గట్ల కోటిరెడ్డి అరుణ సేవా సమితి సభ్యులు విశ్రాంతి ఉపాధ్యాయులు ఎం పాపిరెడ్డి అందుగుల చంద్రయ్య, ఆత్మకూరు సర్పంచి నాగిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి దుగ్గెంపూడి శౌరెడ్డి, జె సత్యనారాయణ రెడ్డి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయాలి

### సర్ఫ్ ఉద్యోగుల సమ్మె



నరసరావుపేట మేజర్‌న్యూస్

ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ లో పని చేస్తున్న ఏపీఎంలు, సీసీలు, డీఎంపీలు, ఏరియా కోఆర్డినేటర్లు సమ్మె చేస్తున్నారు. సోమవారం నరసరావుపేట గాంధీ పార్క్ వద్ద చేస్తున్న పనిలో వక్తలు మాట్లాడారు. ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సర్ఫ్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని, టైమ్స్ స్కేల్ అమలు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడే ఐదేళ్లు గడుస్తున్న తమ సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోవడంతో ఆందోళనకు పూనుకోవాల్సి వచ్చిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సాయం సాయక సంఘాల మహిళలకు సహాయ సహకారాలు అందిస్తూ విధులు నిర్వహిస్తున్న తమ సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వైయస్సార్ క్రాంతి పథకం ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పీఎస్ ఖాన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



వినుకొండ, మేజర్‌న్యూస్

వినుకొండ పట్టణంలో గత కొద్ది రోజుల క్రితం టిడిపి చేసిన దాడి లో గాయపడిన వైసిపి పట్టణ అధ్యక్షుడు పిఎస్. ఖాన్‌ను సోమవారం నరసరావుపేట శాసన సభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ, ఎన్నికలు దగ్గెర పడుతున్న సమయంలో బెరిపు రాజకీయాలు చేయాలని, పట్టణం లో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా ఖాన్ పాల్గొంటున్నారనే నెపంతో ఉద్దేశిత పూర్వకంగా వారి పై దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఆనాడు బస్టాండ్ దగ్గర గొడవలో కూడా ఎమ్మెల్యే కారు పై రాళురువ్వి, గందరగోళం సృష్టించి, ఎమ్మెల్యేపై హత్యాయత్నం చేయబో యారని గుర్తుచేశారు. మీ బెదరింపు రాజకీయాలకు బయపడే వాడు ఇక్కడ ఎవరూ లేరన్న విషయం తెలుకోవాలని, కార్యకర్తల కు అండగా వైయస్సార్ కాంగ్రెసు పార్టీ పార్టీ ఎప్పుడూ ఉంటుం దని, ఇక్కడి శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు కూడా కార్యకర్తల విషయంలో ఎక్కడా తగ్గే మనిషి కాదని అన్నారు.

# వైసీపీ నాయకుల రౌడీ రాజకీయం పరాకాష్టకు చేరింది

### కన్నా లక్ష్మీనారాయణపై రాళ్ల దాడి అనైతికం :డాక్టర్ చదలవాడ



నరసరావుపేట మేజర్ న్యూస్

ముప్పాళ్ళ మండలం తొండేపిలో నిన్న సత్తెనపల్లి నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ పై జరిగిన దాడిని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ చదలవాడ అరవింద బాబు తీవ్రంగా ఖండించారు. సోమవారం ఆయన సందర్భంగా మాట్లాడుతూ వైసీపీ రౌడీ రాజకీయం పరాకాష్టకు చేరిందని ఓటమి భయంతో వైసీపీ నేతలు కళ్ళు తాగిన కోతుల్లా రౌడీ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.కన్నా లక్ష్మీ నారాయణ పై రాళ్ల దాడి రాంబాబు ఓటమి భయానికి నిదర్శమని కన్నాని ప్రజలు ఆదరించడం చూసి ఓర్వలేక కడుపు మంటతో రాంబాబు రాళ్ల దాడి చేయించారని ఆరోపించారు. ప్రతిపక్షాల పై రాళ్ల దాడులు,మహిళలను ఫోన్లో అసభ్యకరంగా మాట్లాడి ప్రజా క్షేత్రంలో గెలవలేరని ప్రజా సేవ చేసి అబివృద్ధి మంత్రంతో ప్రజల హృదయాలు గెలవాలని రాంబాబును,ప్రజలు ఓడించి తరిమి కొట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. అంబటి రాంబాబుకు డిపాజిట్లు కూడా దక్కవని అంబటికీ 2024 ఎన్నికలు ఆఖరి ఎన్నికలని అన్నారు. రాంబాబు మాటలు విని వైసీపీ కార్యకర్తలు రెచ్చిపోవద్దని ప్రజా ప్రభుత్వం ఏర్పడి టీడీపీ అధికారంలోకి వచ్చాక రౌడీయిజం చేసిన ప్రతి ఒక్కరి తప్పులు లెక్కించి వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో ఓడిపోయి వైసీపీ నాయకులు నియోజకవర్గాన్ని వదిలి పారిపోతారని సారా చుక్కకో చికెన్ ముక్కకో ఆశపడి రాళ్ల దాడులు చేస్తున్న మీ సంగతి ఏంటో ఆలోచించుకోవాలని వైసీపీ కార్యకర్తలను హెచ్చరించారు.

# ఎకానమి

## APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

# జాతీయాదాయాన్ని నిర్ణయించే అంశాలు ఏవి ?

(గత వారం తరువాయి...)

**జాతీయాదాయాన్ని నిర్ణయించే అంశాలు :**

ఒక దేశ జాతీయాదాయ పరిమాణం అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. ఈ కారణంగానే వివిధ దేశాల జాతీయాదాయ పరిమాణంలో వ్యత్యాసాలు గోచరిస్తున్నాయి.

1. **సహజ వనరులు :** సారవంతమైన నేలలు, శీతోష్ణస్థితి, ఖనిజ సంపద, ఇంధన వనరులు, నదీ జలాలు మొదలైనవి జాతీయాదాయ పరిమాణాన్ని ప్రభావితం చేస్తాయి.
2. **ఉత్పత్తికారకాల లభ్యత, నాణ్యత :** ఒక దేశంలోని ఉత్పత్తికారకాల లభ్యత, నాణ్యతపైన జాతీయాదాయ పరిమాణం ఆధారపడుతుంది.
3. **సాంకేతిక విజ్ఞానస్థాయి :** సాంకేతిక విజ్ఞాన ప్రగతి స్థాయిని బట్టి ఒకదేశ ఉత్పత్తి, జాతీయాదాయ పరిమాణం నిర్ణయించబడుతుంది. ఒకదేశ ప్రకృతి వనరుల అభిలషణీయ వినియోగానికి సాంకేతిక ప్రగతి దోహదం చేస్తుంది.
4. **రాజకీయ నిర్ణయాలు, స్థిరత్వం :** ప్రణాళికాబద్ధమైన కృషి, రాజకీయ నిర్ణయాలు, స్థిరత్వం, మొదలైనవి జాతీయాదాయ వృద్ధిరేటు పెంపుదలకు దోహదం చేస్తాయి.

- పై అంశాలే కాకుండా, విద్య, వైద్య సదుపాయాలు, శ్రామికుల గమన శీలత, ఎగుమతి, దిగుమతి విధానాలు, మానవ వనరుల అభివృద్ధి, పరిశోధనలు, పెట్టుబడులు మొదలైనవి జాతీయాదాయాన్ని నిర్ణయిస్తాయి.

**జాతీయాదాయం - మదింపు పద్ధతులు :**

జాతీయాదాయ మదింపు కోసం మూడు పద్ధతులను ఉపయోగిస్తారు. అవి

1) ఉత్పత్తి మదింపు పద్ధతి,
2) ఆదాయ మదింపు పద్ధతి
3) వ్యయ మదింపు పద్ధతి.

**ఉత్పత్తి మదింపు పద్ధతి (ప్రొడక్ట్ మెథడ్) :**

- ఈ పద్ధతినే విలువ ఆధారిత పద్ధతి అని కూడా అంటారు. ఒక సంవత్సర కాలంలో ఒకదేశంలో ఉత్పత్తి చేయబడిన వస్తుసేవల మార్కెట్ విలువను లెక్కించడం ద్వారా జాతీయాదాయాన్ని అంచనా వేస్తారు. భౌతిక వస్తుపరిమాణాలను వాటి మార్కెట్ ధరలతో హెచ్చించడం ద్వారా మరియు వ్యక్తులు అందించిన సేవలకు చెల్లించిన మొత్తాల ఆధారంగా మదింపు చేయడం జరుగుతుంది.
- ఈ పద్ధతిలో ఆర్థిక వ్యవస్థను వివిధ రంగాలుగా విభజిస్తారు. అనగా వ్యవసాయం, ఖనిజాలు, తయారీరంగం, సేవారంగం మొదలైనవి. వివిధ రంగాలలో జరిగిన మొత్తం ఉత్పత్తిని అంచనావేస్తారు. ముడిపదార్థాలు, మాధ్యమిక వస్తువులు కాకుండా కేవలం అంతిమ వస్తుసేవల విలువలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు.
- అంతిమ వస్తువులు అనగా ప్రత్యక్ష వినియోగానికి అందుబాటులో ఉండేవి. మాధ్యమిక వస్తువులు అనగా పూర్తిగా తయారుకానివి లేదా అంతిమ వస్తువుల తయారీకి ఉపయోగపడేవి. ఉత్పత్తి లెక్కింపులో అంతిమ వస్తువులతో పాటు వీటిని కూడా లెక్కించినపుడు వాస్తవ విలువ కంటే జాతీయాదాయం అధికంగా ఉంటుంది. కావున దీని నివారణ కోసం అంతిమ వస్తువులను మాత్రమే లెక్కిస్తారు. దీనిని కింది సూత్రం ద్వారా చూపవచ్చు.

Y=Ra+Sb+Tc+.........


Y= జాతీయాదాయం, R,S,Tలు భౌతిక ఉత్పత్తులను సూచించగా, a,b,c....... వరుసగా వాటి ధరలను సూచిస్తాయి.

**ఆదాయ మదింపు పద్ధతి (ఇన్‌కం మెథడ్) :**

- ఈ పద్ధతిలో జాతీయాదాయాన్ని పంపిణీ కోణం నుండి లెక్కిస్తారు. అంటే వివిధ ఉత్పత్తి కారకాలైన భూమి, శ్రమ, మూలధనం, వ్యవస్థాపన వంటివాటి సేవలందించినందుకు గాను అవి పొందే ప్రతిఫలాలను (భాటకం, వేతనం, వడ్డీ, లాభం) కలుపడం ద్వారా జాతీయాదాయాన్ని లెక్కిస్తారు. దీనిలో బదిలీ చెల్లింపులను కలుపకూడదు. మరియు నికర విదేశీ ఆదాయాలను కలుపవలెను. దీనిని కింది సూత్రం ద్వారా తెలుపవచ్చు.

Y=(W+R+I+N) + (X-M) + (R-P)

Y = జాతీయాదాయం




W = వేతనాలు
R = భాటకం
I = వడ్డీ
N = లాభాలు
X = ఎగుమతులు
M = దిగుమతులు
R = ఇతర దేశాల నుండి పొందే రాబడి
P = ఇతర దేశాలకు చేసే చెల్లింపులు.

- ఈ పద్ధతిలో జాతీయాదాయాన్ని లెక్కించేటపుడు, వ్యక్తుల సంస్థల నికర ఆదాయాలను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలి.

**వ్యయాల మదింపు పద్ధతి (ఎక్స్‌పెండీచర్ మెథడ్) :**

- ఒక సంవత్సర కాలంలో ఒక దేశంలో వ్యక్తులు, ప్రయివేటు సంస్థలు, ప్రభుత్వం వస్తుసేవలపై చేసే వ్యయ అంచనాల ద్వారా జాతీయాదాయంను లెక్కిస్తారు. ఇందులో వ్యక్తిగత వ్యయాలు, దేశీయ పెట్టుబడి వ్యయం, వస్తుసేవలపై ప్రభుత్వం చేసే వ్యయం, నికర విదేశీ పెట్టుబడి మొదలైన అంశాలుంటాయి. ఈ పద్ధతి, మొత్తం జాతీయాదాయం, మొత్తం జాతీయ వ్యయానికి సమానమనే ప్రమేయంపై ఆధారపడి ఉంటుంది. సంఖ్యాత్మకంగా దీనిని కింది విధంగా చూపవచ్చు.

$GNP_{MP}$ = C+I+G+E

$GNP_{MP}$ = మార్కెట్ ధరలలో స్థూల జాతీయోత్పత్తి
C = ప్రయివేటు వినియోగ వ్యయం
I = వ్యాపారరంగం పెట్టుబడి
G = ప్రభుత్వ వ్యయం
E = నికర విదేశీ ఆదాయం

- ఈ పద్ధతిలో జాతీయాదాయాన్ని లెక్కించేటపుడు కింది జాగ్రత్తలు తీసుకోవాలి.

ఎ. నికర విదేశీ పెట్టుబడులను తీసుకోవాలి.
బి. అంతిమ వస్తు సేవలపై చేసే వ్యయాన్ని తీసుకోవాలి.
సి. బాండ్లు, షేర్లు, బదిలీ చెల్లింపులపై చేసే వ్యయాన్ని పరిగణనలోకి తీసుకోరాదు.

**జాతీయాదాయ అంచనా - ఇబ్బందులు :**

1. అంతిమ వస్తువులు మరియు మాధ్యమిక వస్తువుల మధ్య గల తేడాను గుర్తించడంలో విఫలమైనపుడు జాతీయాదాయ మదింపులో ఒకే వస్తువును రెండుసార్లు లెక్కించే అవకాశం ఉంటుంది.
2. జాతీయాదాయ లెక్కింపులో ప్రస్తుత సంవత్సరంలో ఉత్పత్తి అయిన వస్తువుల విలువలను తీసుకోవాలి. ఒకవేళ గత సంవత్సరపు వస్తువిలువలను కలిపినపుడు జాతీయాదాయపు విలువ మారుతుంది.
3. సొంత వినియోగం కోసం ఉపయోగించిన ఉత్పత్తిని జాతీయాదాయంలో లెక్కించలేకపోవడం. ఉదాహరణకు రైతులు వారు పండించిన పంటలో కొంతభాగం వారి సొంత వినియోగానికి దాచినపుడు ఆ మొత్తం విలువను జాతీయాదాయంలో చూపలేకపోవడం.
4. జాతీయాదాయాన్ని ద్రవ్యంలో చెపుతాం.అయితే కొన్ని వస్తువుల విలువను ద్రవ్యరూపంలో చెప్పలేము.
5. స్థూల జాతీయోత్పత్తి నుండి తరుగుదలను తొలగించడం ద్వారా నికర ఆదాయాన్ని లెక్కిస్తారు. అయితే తరుగుదల అంచనా మూలధన వస్తువు జీవిత కాలంపై ఆధారపడి ఉంటుంది. కావున ప్రస్తుత సంవత్సరం దాని తరుగుదలను అంచనా వేయడంలో ఇబ్బంది ఉంటుంది.
6. వెనుకబడిన దేశాల్లో సరైన గణాంక సమాచారం లభించకపోవచ్చు. ఈ దేశాల్లో రైతులు ఎక్కువగా నిరక్షరాస్యులు. వీరు ఆదాయ, వ్యయ వివరాలను తయారుచేయలేకపోవచ్చు.
7. జాతీయాదాయ లెక్కింపులో బదిలీ చెల్లింపులను మినహాయించవలసి ఉంటుంది.
8. చట్టబద్ధం కాని ఆర్థిక కార్యకలాపాల ద్వారా వ్యక్తులు సంపాదించే ఆదాయం జాతీయాదాయంలో భాగం కాదు.
9. ఏ విధమైన ప్రతిఫలాన్ని ఆశించకుండా చేసే సేవల విలువలు జాతీయాదాయ లెక్కింపులో తీసుకొనరు. ఉదాహరణకు గృహిణి సేవలు.
10. ఈక్విటీలు, వాటాల కొనుగోళ్ళు, అమ్మకాలు, స్థల క్రయ విక్రయాలు వంటి అంశాలు జాతీయాదాయ లెక్కింపులో పరిగణింపబడవు. ఎందుకంటే సంపదకు సంబంధించిన మూలధన లాభ,నష్టాలు వాస్తవ ఆదాయాలను సూచించవు.
11. కొన్ని సందర్భాల్లో ఉద్యోగుల వేతనాలను వస్తు రూపంలో సమకూర్చినపుడు వాటి విలువను జాతీయాదాయ అంచనాల్లో చూపడంలో ఇబ్బందులు.
12. కొన్నిసార్లు పన్నుభారం నుండి తప్పించుకోవడానికి తప్పుడు లెక్కలను చూపడం
13. ప్రభుత్వం అందించే సేవలు, పాలనా వ్యయం - ఇవి ఎంత మేరకు జాతీయోత్పత్తికి దోహదపడునో ఖచ్చితంగా అంచనా వేయలేము.

**జాతీయాదాయ అంచనాలు - ప్రయోజనం :**

1. జాతీయాదాయ అంచనాలు ప్రణాళికల రూపకల్పనకు దోహదపడతాయి.
2. దేశ ఆర్థిక విధానాల రూపకల్పనకు ఉపయోగపడతాయి.
3. సహజవనరుల వినియోగస్థాయిని, ప్రజల జీవన ప్రమాణ స్థాయిని తెలుసుకోవచ్చు.
4. బడ్జెట్ కేటాయింపులకు, వివిధ రంగాల పనితీరును అధ్యయనం చేయడానికి జాతీయాదాయ లెక్కలు ఉపకరిస్తాయి.
5. ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ, ప్రయివేటు రంగాల పాత్రను అంచనా వేయవచ్చు.
6. స్థూల ఆర్థిక విధానాల రూపకల్పనకు, తలసరి ఆదాయాలను గణించడానికి ఈ అంచనాలు ఉపయోగపడతాయి.
7. జాతీయాదాయ అంచనాల ద్వారా ఒకదేశ ఆర్థిక వృద్ధిని ఇతర దేశాల ఆర్థిక వృద్ధులతో పోల్చవచ్చు.

**ప్రాక్టీస్ బిట్స్ :**

**1. స్థూల దేశీయోత్పత్తి నుండి తరుగుదలను తీసివేస్తే వచ్చే విలువను ఏమంటారు?**

ఎ. నికర దేశీయోత్పత్తి
బి. స్థూల జాతీయోత్పత్తి
సి. నికర జాతీయోత్పత్తి
డి. ఉత్పత్తికారకాల దృష్ట్యా దేశీయోత్పత్తి.
జవాబు : ఎ

**2. బదిలీ చెల్లింపులకు ఉదాహరణ**

ఎ. సబ్సిడీలు, స్కాలర్‌షిప్‌లు
బి. వృద్ధాప్యపు పెన్షన్లు, నిరుద్యోగభృతి
సి. విరాళాలు, శరణార్థులకిచ్చే పరిహారం, ప్రభుత్వ ఋణాలపై వడ్డీ
డి. పైవన్నీ సరైనవే
జవాబు : డి

**3. ఒక వ్యక్తి తన ఆదాయం నుండి ప్రభుత్వానికి చెల్లించవలసిన ప్రత్యక్ష పన్నులను మినహాయించగా మిగిలే వ్యష్టి ఆదాయాన్ని ఏమంటారు?**

ఎ. వాస్తవిక తలసరి ఆదాయం
బి. తలసరి ఆదాయం
సి. వ్యయార్హ ఆదాయం
డి. ఉత్పత్తికారకాల దృష్ట్యా జాతీయోత్పత్తి
జవాబు : సి

**4. జాతీయాదాయ వృద్ధిరేటు నుండి జనాభా వృద్ధిరేటును తీసివేస్తే ఏమి పొందగలం?**

ఎ. తలసరి ఆదాయ వృద్ధిరేటు
బి. నికర జాతీయాదాయ వృద్ధిరేటు
సి. వాస్తవిక ఆదాయ వృద్ధిరేటు
డి. వ్యయార్హ ఆదాయ వృద్ధిరేటు
జవాబు : ఎ

**5. స్వాతంత్ర్యానంతరం మనదేశంలో జాతీయాదాయాన్ని అంచనా వేస్తున్న సంస్థ ఏది?**

ఎ. నీతి ఆయోగ్ బి. కేంద్ర గణాంక సంస్థ
సి. విత్త సంఘం
డి. ప్రణాళికా సంఘం
జవాబు : బి



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

# GENERAL ENGLISH for All Competitive Exams

## Phobias & Manias

(Continued from last week..)

| PHOBIAS | FEAR OF |
|---|---|
| Heterophobia | the opposite sex |
| Hierophobia | priests |
| Hippophobia | horses |
| Hippopotomonstroses quippedaliophobia | long words |
| Hobophobia | bums or beggars |
| Hodophobia | road travel |
| Hormephobia | shock |
| Homichlophobia | fog |
| Homilophobia | sermons |
| Hominophobia | men |
| Homophobia | monotony |
| Hoplophobia | firearms |
| Hydrargyophobia | mercurial medicines |
| Hydrophobia | water or of rabies |
| Hydrophobophobia | rabies |
| Hyelophobia | glass |
| Hygrophobia | liquids or moisture |
| Hylephobia | materialism |
| Hylophobia | forests |
| Hypengyophobia or Hypegiaphobia | responsibility |
| Hypnophobia | sleep |
| Hypsiphobia | height |
| Iatrophobia | going to the doctor |
| Ichthyophobia | fish |
| Ideophobia | ideas |
| Illyngophobia | vertigo |
| Iophobia | poison |
| Insect phobia | insects |
| Isolophobia | solitude |
| Isopterophobia | termites |
| Ithyphallophobia | erect penis |
| Japanophobia | Japanese |
| Judeophobia | Jews |
| Kainolophobia or Kainophobia- | novelty |
| Kakorrhaphiophobia | failure or defeat |
| Katagelophobia | ridicule |
| Kathisophobia | sitting down |
| Kenophobia | voids or empty spaces |
| Keraunophobia | thunder and lightning |
| Kinesophobia | movement or motion |
| Kleptophobia | stealing |
| Kopophobia | fatigue |
| Koniophobia | dust (Amathophobia) |
| Kosmikophobia | cosmic phenomenon |
| Kymophobia | waves(Cymophobia) |
| Kynophobia | rabies |
| Kyphophobia | stooping |
| Lachanophobia | vegetables |
| Laliophobia or Lalophobia | speaking |
| Leprophobia or Lepraphobia | leprosy |
| Leukophobia | the color white |
| Levophobia | things to the left side of the body |
| Ligyrophobia | loud noises |
| Lilapsophobia | tornadoes and hurricanes |
| Limnophobia | lakes |
| Linonophobia | string |
| Liticaphobia | lawsuits |
| Lockiophobia | childbirth |
| Logizomechanophobia | computers |
| Logophobia | words |
| Luiphobia | syphillis |
| Lutraphobia | otters |
| Lygophobia | darkness |
| Lyssophobia | rabies or of insanity |
| Macrophobia | long waits. |
| Mageirocophobia | cooking |
| Maieusiophobia | childbirth |
| Malaxophobia | love play. |
| Maniaphobia | insanity |
| Mastigophobia | punishment |
| Mechanophobia | machines |
| Medomalacuphobia | losing an erection |
| Medorthophobia | an erect penis |
| Megalophobia | large things |
| Melissophobia | bees |
| Melanophobia | black color |
| Melophobia | hatred of music |
| Meningitophobia | brain disease |
| Menophobia- | menstruation |
| Merinthophobia- | being bound or tied up. |
| Metallophobia- | metal |
| Metathesiophobia | changes |
| Meteorophobia | meteors |
| Methyphobia | alcohol |
| Metrophobia | hatred of poetry |
| Microbiophobia | microbes |

# ఆంధ్రదేశ చరిత్ర - ప్రాక్టీస్ ప్రశ్నలు

1. ఆంధ్రులు అనేది జాతికి చెందిన శబ్దం కాగా, తెలంగాణా అనునది భాషాశబ్దం. కాగా తెలంగాణా పదం మొట్ట మొదటగా పేర్కొన్న శాసనం ఏది?
ఎ) శ్రీకృష్ణదేవరాయలి వరంగల్ కోట శాసనం
బి) తెల్లాపూర్ శాసనం
సి) బయ్యారం చెరువు శాసనం
డి) ఖాజీపేట శాసనం

2. ప్రాచీన ఆంధ్రాతెగ యక్షుల గురించి పేర్కొన్న 'చద్ద నిర్దేశన' గ్రంథం ఏ మతానికి సమీపంగా ఉంది?
ఎ) జైనం బి) బౌద్ధం సి) శైవం డి) వైష్ణవం

3. ప్రముఖ బౌద్ధ సాహిత్యం 'సుత్తని పాత' వివరించే ప్రాచీన ఆంధ్రా తెగ ఏది?
ఎ) యక్షులు బి) పుండ్రలు
సి) పుళింద్రులు డి) నాగులు

4. పదహారు మహజన పదాల్లో పేర్కొనబడిన ఆంధ్రప్రదేశ్ లోని అతి ప్రాచీన జిల్లా ఏది?
ఎ) ఆదిలాబాద్ బి) చిత్తూరు
సి) విజయనగరం డి) నిజామాబాద్

5. సరైన జతకానిది ఏది?
ఎ) అశ్మక-ములక
బి) ఐతరేయబ్రాహ్మణం-విశ్వామిత్రుడు
సి) శతపథబ్రాహ్మణం-వడ్డీ వ్యాపారం
డి) వజ్రాలదిన్నె-భట్టిప్రోలు


6. 'కరిర్త' అనే కామక్రీడాబంధనం ద్వారా తన భార్య మల యవతి మరణానికి కారణమైన శాతవాహన రాజు ఎవరు?
ఎ) మొదటి శతాకర్ణి బి) రెండో శాతకర్ణి
సి) యజ్ఞ శ్రీ శాతకర్ణి డి) కుంతల శాతకర్ణి

7. శక రాజయిన రుద్రదాముడి కుమార్తె రుద్ర దమనికను పెండ్లాడినది ?
ఎ) యజ్ఞశ్రీశాకర్ణి బి) గౌతమిపుత్ర శాతకర్ణి
సి) శాతకర్ణి డి) శ్రీముఖుడు

8. కర్నాటకలోని బళ్లారిలో లభించిన ఉన్నాఘర్ శాసనం చెప్పేది?
ఎ) శాతవాహనుల మతం
బి) శాతవాహనుల పరిపాలన
సి) శాతవాహనుల విదేశీవ్యాపారం
డి) శాతవాహనుల సైనిక వ్యవస్థ

9. చిల్లు పొడిచిన వెండి నాణెములు వేసినది?
ఎ) శ్రీముఖుడు బి) వాశిష్ఠపుత్రశాతకర్ణి
సి) గౌతమిపుత్ర శాతకర్ణి డి) వీరపురుషదత్తుడు

10. శాతవాహనుల గురించి క్రింద పేర్కొన్న శాసనం



అసలు సమాచారం ఇవ్వదు. అదేది?
ఎ) గుంటుపల్లి శాసనం బి) మేకదోని శాసనం
సి) హిరహడగల్లి శాసనం డి) బేతవోలు శాసనం

11. శాతవాహన 30 మంది రాజుల గురించి వరుసగా వివరించినది?
ఎ) వాయు పురాణం బి) భాగవతపురాణం
సి) విష్ణు పురాణం డి) మత్స్య పురాణం

12. ఆంధ్రులు, శాతవాహనులు ఒకటేనన్నఅభిప్రాయాన్ని వెలిబుచ్చినది?
ఎ) వి.ఎ సుక్తాంకర్ బి) కె.పి జయస్వాల్
సి) మిరాశి డి) బండార్కర్

13. 'బావరి' ప్రాథమికంగా ఒక?
ఎ) క్షత్రియుడు బి) బ్రాహ్మణుడు
సి) వైశ్యుడు డి) శూద్రుడు

14. శాతవాహనుల కాలం నాటి బాలిక పింఛ మరియు సామంతభద్రలు ఎవరు?
ఎ) సైనికులు బి) జైన శ్రమణకులు
సి) బౌద్ధ బిక్షువులు డి) గూఢాచారులు

15. సరస్వతి గచ్చలలో ప్రధానంగా జరిగే కార్యకలాపాలు?
ఎ) విద్య నేర్పుతారు బి) మతవ్యాప్తి చేస్తారు
సి) విశ్రాంతి తీసుకుంటారు డి) ప్రార్థనలు చేస్తారు

16. తమిళ జాతీయ కవి తిరువళ్లూర్‌తో పోల్చబడిన జైన శ్రమణకుడు?
ఎ) వర్ధమానుడు బి) ఆర్యసుధర్ముడు
సి) కొండకుండాచార్య డి) కొండకొద్ది

17. ఆంధ్రప్రదేశ్‌లోని అతి ప్రాచీన జైనక్షేత్రం ఏది?
ఎ) కొనగొండ్ల బి) కొల్లిపాక
సి) ఉజ్జిలి డి) దానవులపాడు

18. శాతవాహనులను దృష్టిలో ఉంచుకొని ఈ కింది వానిలో భిన్నమైనది?
ఎ) మహాసాంఘికులు బి) మహాతలవరులు
సి) మహా చైత్యకులు డి) మహాభద్రనీయులు

19. శాతవాహనులకు సంబంధించి ఇది నిజం కాదు?
ఎ) పెద్ద పెద్ద స్థూపాలు నిర్మించారు
బి) చైత్యాలు నిర్మించారు
సి) దేవాలయాలు నిర్మించారు
డి) విహారాలు నిర్మించారు

20. గౌతమిపుత్ర శాతకర్ణికి సమకాలికుడైన నహపాణుడు ఒక?
ఎ) ఉజ్జయిని నిశకరాజు
బి) ప్రతిష్టానుపురంశకరాజు
సి) మగధ శకరాజు డి) అవంతి శకరాజు

21. నహపాణుడి కుమార్తె దక్షమిత్ర, బౌద్ధ బిక్షువులకు దానం చేసిన రెండు గ్రామాలేవి?
ఎ) నవడూరు-శంకల బి) పూతనం-దీపాలదిన్నె
సి) కరజిక-చీకలపద్ర డి) జోగల్‌తంబి-అఖండవాడ

22. గుంటూరు జిల్లా నరుకుళ్ల పాడులో హింసకు గురైనది?
ఎ) బౌద్ధులు బి) జైనులు
సి) వీరశైవులు డి) కాపాలికులు

23. ఏమత సాహిత్యం ప్రకారం కర్నూల్‌ని కందనవోలు అంటున్నారు?
ఎ) బౌద్ధ సాహిత్యం బి) జైనసాహిత్యం
సి) బ్రిటీషర్స్ రచనలు డి) వైదిక సాహిత్యం

24. కింది వానిలో భిన్నమైనది?
ఎ) గోలీ బి) లింగాల మెట్ట
సి) అల్లూరు డి) తాటిపాక

25. శాతవాహనుల కాలంనాటి మహామాత్యులు అనగా?
ఎ) ఆహారాలకు అధిపతులు
బి) ప్రత్యేక పనులకు ఉపయుక్తం అయినవారు
సి) రాజుకు సలహాలిచ్చే మంత్రులు
డి) అనధికార హస్యాలను కాపాడేవారు
సి) నాల్గవ పులోమావి డి) రెండో పులోమావి

జవాబులు ః

1) బి 2) బి 3) డి 4) డి 5) డి 6) డి 7) సి 8) బి 9) సి 10) డి 11) డి 12) బి 13) బి 14) బి 15) ఎ 16) సి 17) ఎ 18) బి 19) సి 20) బి 21) సి 22) బి 23) బి 24) డి 25) బి

KGH ACADEMY
HYDERABAD

# బరితెగించిన విధానాలకు మూల్యం చెల్లిస్తారు

- పోలీసులు నియంతృత పొగడకపోతే సహించేది లేదు
- మత్స్యకార కార్మికుని మృతికి ఎవరు బాధ్యులు
- అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని రిమూవ్ చేస్తాం
- గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు హెచ్చరిక

పిడుగురాళ్ల ప్రతినిధి, మేజర్ న్యూస్ :

అధికారమే ఆలంబనగా చేసుకొని పోయే నియంతృత్వ చర్యలకు తిరిగే ఏ అధికారికైనా టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని గురజాల మాజీ ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు హెచ్చరించారు. మాచర్ల, గురజాల నియోజకవర్గం లో జరుగుతున్న అనేక పరిణామాలకు అధికారులే కారుకులవుతున్నారని ఈ సందర్భంగా ఆరోపించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యరపతినేని ఈ వ్యాఖ్యలు చేశారు. వెల్దుర్తి ఎస్ఐ నియంతృత్వ పోకడులకు ఒక మత్స్యకార కార్మికుడు చనిపోవడం, అదేవిధంగా గతంలో కూడా చాలామంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై, నాయకులపై తప్పుడు కేసులు పెట్టి శారీరకంగా హింసించి జైలుకు పంపించారన్నారు.వైసిపి కార్యకర్తల్లాగా పనిచేసే అతన్ని రేపు తెలుగుదేశం ప్రభుత్వం రాగానే సర్వీస్ నుండి రిమూవ్ చేసి జైలుకు పంపిస్తాం అన్నారు. ఒళ్ళు బలిసిన అహంకారంతోని చట్టానికి వ్యతిరేకంగా పనిచేసిన, మాచర్ల నియోజకవర్గంలో పనిచేసిన ఎవర్నీ కూడా వదిలిపెట్టే సమస్యే లేదన్నారు.బరితెగించిన విధానాన్ని మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందనేది



గుర్తుపెట్టుకోండన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. ఎన్నికల తర్వాత వచ్చేది తెలుగుదేశం – జనసేన ప్రభుత్వం. దానికి మీరు భారీ మూల్యం చెల్లించాల్సిన పరిస్థితులు వస్తాయి. అక్కడ మాచర్ల నియోజకవర్గంలో ఇష్టారాజ్యంగా వ్యవహరించిన అధికారులు తగిన మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితులు వస్తాయనే సంగతి కూడా గుర్తుపెట్టుకోవాలన్నారు. అదేవిధంగా నిన్న తొండపి లో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ గారి మీద వైసిపి గుండాలు దాడి చేయడాన్ని కూడా తీవ్రంగా ఖండిస్తూవున్నాం. సత్తెనపల్లి డిఎస్పీ ప్రోద్బలంతోనే ఇవన్నీ జరుగుతావున్నాయనేది తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు చెబుతున్నారన్నారు. ఆడిఎస్పి కూడా గుర్తుపెట్టుకోవాలి, అతను ఎన్ని కేసుల నుండి బయటపడి ప్రమోషన్లు తెచ్చుకున్నాడో గుర్తుపెట్టుకుని, యూనిఫామ్ ఉందన్న సంగతి కూడా మర్చిపోయి ఇష్టారాజ్యంగా దాడులు చేపించి దాని వెనుక మద్దతు గనుక ఇస్తే, రేపు ఆ డీఎస్పీని కూడా ఎంక్వయిరీ చేసి అతని మీద కూడా చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. భయభ్రాంతులు చెయ్యాలని చూసినా, ఇబ్బంది పెట్టాలని చూసినా, పద్ధతులు మార్చుకోక పోయినా ప్రభుత్వం రేపు మారతా ఉంది. మీరు ఎవరి మద్దతు తోని, ఎవరికోసమైతే పని చేస్తా ఉన్నారో, వాళ్లందర్నీ కూడా ప్రజలు ఓడించి ఇంటికి పంపిస్తార న్నారు. మా ప్రభుత్వం రాగానే నిబంధనలకు వ్యతిరేకంగా పని చేసిన మీ అందరిపై కూడా చర్యలు ఉంటాయన్నారు.అందుకని ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఈరోజు ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. పల్నాడులో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై దాడులు గానీ, మారణకాండ గానీ, ఆస్తుల ధ్వంసం గానీ చేసిన వాళ్లు కూడా, వాళ్లు కూడా గుర్తుపెట్టుకోవాలన్నారు. రేపు ప్రజలు కూడా తెలుగుదేశం – జనసేన ప్రభుత్వాన్ని తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. వైసీపీ అరాచకాల్ని కూడా ఖండించి వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించడానికి కూడా ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అధికారులు ఇంకా పద్ధతుల్ని మార్చుకోకపోతే భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందన్నారు. ఈరెండు సంఘటల్ని వెల్దుర్తి సంఘటనని అదేవిధంగా తొండపిలో కన్నా లక్ష్మీనారాయణ మీద దాడి, అక్కడ కూడా జూలకంటి బ్రహ్మారెడ్డి మీద తప్పుడు కేసుల్ని ఖండిస్తూ, తెలుగుదేశం పార్టీ అందరికీ కూడా అండదండగా ఉంటుందన్నారు. కార్యకర్తలు ఎటువంటి భయపడాల్సిన పని లేదని యరపతినేని భరోసా ఇచ్చారు.

## దళితులు గౌరవప్రదమైన వృత్తులు స్వీకరించాలి:జిల్లా కలెక్టర్



నరసరావుపేట మేజర్ న్యూస్

దళిత బహుజన రిసోర్స సెంటర్ వారి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం నందు 10 మంది సఫాయి కర్మచారులకు బల్ల బండ్లను కలెక్టర్ శివ శంకర్ సోమవారం ఉచిత పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా కలెక్టర్ శివ శంకర్,జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్,డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ బాలు నాయక్,డి.బి.ఆర్సి ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ అల్లడి దేవకుమార్,ప్రోగ్రాం మేనేజర్ చుక్కా శామ్యూల్ అనిల్ కుమార్, రీజనల్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప, నరసరావుపేట సిటీ కోఆర్డినేటర్ వేణు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ శివశంకర్ సఫాయి కర్మచారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే స్పందించి డిఎస్టి,ఎస్టీల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, నిధులను వీరికి అందే విధంగా చూడాలని అధికారులను కోరారు. ఈ కుటుంబాల యొక్క పూర్తి సమాచారనీ సేకరించి వీరి సమస్యల పరిష్కార మార్గానికి కృషి చేయాలని అధికారులకు తెలియజేశారు. డిబిఆర్సి ఉచితంగా ఇచ్చిన బండ్లను చెత్తను సేకరించడనికి కాకుండా ప్రత్యామ్నాయ జీవనోపాదులకు ఉపయోగించాలని సఫాయి కర్మచారులతో అన్నారు. ఆరోగ్యాన్ని పాడు చేసే వృత్తిని మానుకొని గౌరవప్రదమైన వృత్తులను చేపట్టాలన్నారు,ఇటువంటి వారి కొరకు కృషి చేస్తున్న డిబిఆర్సి సంస్థ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ అల్లడి దేవకుమార్, ప్రాజెక్ట్ మేనేజర్ శామ్యూల్ అనిల్ కుమార్‌ని కలెక్టర్ అభినందించారు.

తర్వాత అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ సఫాయి కర్మచారులకు డిబిఆర్సి నిర్వహిస్తున్న ఆరోగ్య,పరిశుభ్రత, సంక్షేమ పథకాల పై సదస్సులు,ప్రత్యామ్నాయ జీవనోపాదుల పై శిక్షణ తరగతులు,వారి పిల్లల విద్య కొరకు అవుట్డోర్ లెర్నింగ్ సెంటర్స్ వంటి వివిధ కార్యక్రమాలు చేస్తున్నామన్నారు, ప్రభుత్వం యొక్క సహాయ సహకారాలు కూడా వీరికి అందే విధంగా చూడాలని కలెక్టర్‌ను కోరారు. తర్వాత ప్రాజెక్ట్ మేనేజర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ గుంటూరులోని నాయుడుపేట నందున్న సఫాయి కర్మచారుల పిల్లల విద్య కొరకు ప్రభుత్వ అధికారులతో మాట్లాడి అంగనవాడి,ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేశామని తెలియజేశారు, ఇటువంటివారు ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలను పొందేందుకు కావలసిన గుర్తింపు కార్డులు పొందే విషయంలో కూడా సహకరిస్తున్నామన్నారు,వీరి పిల్లలు చెత్తను సేకరించె వృత్తికి వెళ్లకుండా బాలివివాహాలు చేసుకొనకుండా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో చేర్పిస్తున్నామన్నారు.

## అమరజీవి విగ్రహాన్ని అవమానించటాన్ని ఖండించిన నీరుమళ్ల



పిడుగురాళ్ల రూరల్ మేజర్‌న్యూస్

కర్నూలు జిల్లాలోని ఆదోని పట్టణంలోని ప్రధాన కూడలి అయిన ఎమ్ఎమ్ రోడ్డులో ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి కొందరు ముష్కరులు పేడను పులిమి అగౌరపరచటాన్ని పట్టణానికి చెందిన ఆర్యవైశ్య నాయకులు నీరుమళ్ల శ్రీనివాసరావు ఈ సంఘటనకు తీవ్రంగా ఖండించారు.తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి ఆంధ్రప్రదేశ్ ను తెచ్చిన మహానుభావుని విగ్రహానికే ఈ రాష్ట్రంలో రక్షణ కరువైందన్నారు. ఈవైసిపి ప్రభుత్వంలో ప్రజల యొక్క ప్రాణాలకు,ఆస్తులకు రక్షణ కరువైం దని, కనీసం విగ్రహాలకన్నా రక్షణ కల్పించాలని, ఈ సంఘటనకు కారకులైన వారిని శిక్షించాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆర్యవైశ్య నాయకులు నీరుమళ్ల శ్రీనివాసరావు తెలియజేశారు.

## తెలంగాణ మద్యం స్వాధీనం

రెంటచింతల మేజర్‌న్యూస్

తెలంగాణ మద్యాన్ని అక్రమంగా తరలించి అధిక ధరలకు ఓ వ్యక్తి విక్రయిస్తున్నాడన్న సమాచారంతో రెంటచింతల ఎస్ఐ కె.వి నారాయణరెడ్డి తన సిబ్బందితో కలసి దాడి చేశారు. సుమారు 52 తెలంగాణ మద్యాన్ని స్వాధీనం చేసుకుని అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ తెలిపిన వివరాలివి.. మండలంలోని జెట్టిపాలెం చెందిన కట్టబోయిన నరసింహారావు తండ్రి రామ్మూర్తి అడవిదేవుల పల్లెలో గ్రామంలో గల ఒక మద్యం దుకాణం నుంచి మద్యాన్ని కొనుగోలు చేసి తన స్వగ్రామం జెట్టిపాలెం తరలిస్తుండగా ఈరోజు ఉదయం 5:30 గంటల సమయంలో సత్రశాల వద్ద పోలీస్ లను చూసి బైక్ పైన పారిపోతున్నారు అతని పట్టుకొని పై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం చేపట్టిన "నేటి దినపత్రిక సూర్య" అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు జిల్లాలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులు కావలెను. ఆసక్తిగల వారు ఈ నెల 31వ తేదీలోగా సంప్రదించగలరు.

1. చిలకలూరిపేట, 2. చిలకలూరిపేట రూరల్, 3. నాదెండ్ల, 4. నరసరావుపేట రూరల్, 5. నరసరావుపేట క్రైం, 6. బెల్లంకొండ, 7. ముప్పాళ్ళ, 8.అచ్చంపేట, 9.క్రోసూరు, 10. అమరావతి, 11.రొంపిచర్ల, 12. నకరికల్లు

బి.నరసింహారావు, బ్యూరో ఇన్‌చార్జి
సెల్ : 98499 96624